## క్లుప్తంగా

### ఇంటి పన్ను వసూలు చేయాలి



**నాగిరెడ్డిపేట:** ఇంటి పన్ను వసూలుపై దృష్టి సారించాలని ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని బంజరతండా పంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గ్రామంలో రోజూ చెత్త సేకరణ చేయించాలని పంచాయతీ కార్యదర్శి మమతను ఆయన ఆదేశించారు.

### శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు పూజ



**కామారెడ్డి రూరల్:** మున్సిపల్ పరిధిలోని లింగాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం శనివారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ మంచాల రాజు, నీలం రాజలింగం, బండారు నరేందర్ రెడ్డి, మంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు వైద్య సేవలతోనే గుర్తింపు



**బీబీపేట:** ప్రజలకు వైద్య సేవలు అందించడం తోనే మంచి గుర్తింపు వస్తుందని డాక్టర్లు ప్రవీన్, సాయికుమార్, శ్వేత పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో పని చేసి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న వైద్యాధికారులను శనివారం సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ భానుప్రియ, గతంలో పని చేసిన సిబ్బంది రమేష్, సుమన శ్రీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మన ఊరు మన బడి పనుల పరిశీలన



**నాగిరెడ్డిపేట:** మన ఊరు–మన బడి పథకం ద్వారా మండలంలోని పల్లెబోగుడతండా ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న ప్రహరీ నిర్మాణ పనులను శనివారం ఎంపీడీవో రఘు పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఎస్‌ఎంసీ చైర్మన్ దేవుజా, పాఠశాల హెచ్ఎం అశోక్ తదితరులు ఉన్నారు.

### ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరించాలి

**భిక్కనూరు:** రైతన్నలకు సేవలు చేసినప్పుడే మానసిక సంతృప్తి కలుగుతుందని సమాచార హక్కుచట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకం శ్యాంరావు పేర్కొన్నారు. ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ ప్రేమ్ కుమార్‌ను ఆయన కోరారు. కార్యక్రమంలో కమిటీ మండల ప్రతినిధులు కోమ్మరాజుల శ్రీనివాస్, మోతే లావణ్య, తమ్మలి సాయి, జగ్గారెడ్డి, భాస్కర్, ధన్నారపు రామక్రిష్ణ, బాస్కర్ రవి పాల్గొన్నారు.

### నాణ్యత లోపిస్తే చర్యలు

**ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి పట్టణంలో జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ శనివారం పరిశీలించారు. 2 కోట్ల రూపాయలతో బస్టాండ్ ఎదురుగా నిర్మిస్తున్న మార్కెట్ యార్డు పనులను ఆయన పరిశీలించి పనులను నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగ్జీవన్ తదితరులున్నారు.

### వరి సాగులో తడి పొడి విధానంపై అవగాహన

**భిక్కనూరు:** మండల కేంద్రంలోని అంతంపల్లి గ్రామంలో పద్మపాణి సంస్థ ఆధ్వర్యంలో వరి సాగులో తడి పొడి విధానంపై శనివారం అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ విధానం ద్వారా తక్కువ నీటితో పంటను సాగు చేయవచ్చని పద్మపాణి సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ రాజేందర్, మండల కో ఆర్డినేటర్ మనోజ్‌కుమార్ రైతులకు సూచించారు. కార్యక్రమలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ మంజుల సంజీవరెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్ గంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇది ఆర్టీసీ బస్టాండే..!

- నిర్వహణను గాలికొదిలిన ఆర్టీసీ అధికారులు
- బస్టాండు వైపు రాని బస్సులు



బస్టాండ్‌లో మరుగు దొడ్ల దుస్థితి



తాడ్వాయిలోని ఆర్టీసీ బస్టాండ్

**తాడ్వాయి:** మండల కేంద్రమైన తాడ్వాయిలో ఉన్న ఆర్టీసీ బస్టాండు సరైన నిర్వహణ లేక వాటి రూపు రేఖలు మారిపోయాయి. దీనికి తోడు అటువైపు ఆర్టీసీ బస్సులు కూడా రావడం లేదు. అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడంలో లక్షలాది రూపాయిలు ఖర్చు చేసి నిర్మించిన బస్టాండు నిరుపయోగంగా మారింది. ప్రయాణికుల సౌకర్యార్థం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంతి నందమూరి తారక రామారావు హయాంలో రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ప్రయాణ ప్రాంగణాలను నిర్మించారు. తాడ్వాయిలో స్థానికులు అందరు కలసి డబ్బును సేకరించి భూమిని కొనుగోలు చేసి బస్టాండు నిర్మించేందుకు ఆ భూమిని ఆర్టీసీకి అప్పగించారు. కామారెడ్డి డిపో నుంచి ప్రతి రోజు నిజాంసాగర్, పిట్లం, ఎల్లారెడ్డి, లింగంపేట, గాంధారి, పోల్కంపేట్, మోతే, కరడ్‌పల్లి, సంతాయిపేట్, గోపాల్ పేట్ రూట్లలలో వందలాది బస్సులు వెళ్తున్నా తాడ్వాయి ఆర్టీసీ బస్టాండులోకి మాత్రం రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్‌లో దుకాణాల సముదాయాలు, మరుగు దొడ్లు నిర్మించి ఆ తర్వాత వాటి గురించి పట్టించుకోక పోవడంతో జూదంతో పాటు మద్యం తాగేందుకు నిలయంగా మారింది. అంతేకాకుండా అక్కడ పశువులు, పందులు, గాడిదలు నిత్యం సంచరిస్తూనే ఉంటాయి. బస్టాండ్ సమీపంలో నిర్మించిన మరుగుదొడ్లు ఆనవాళ్లు లేకుండా పోయాయి. బస్టాండ్ నిరుపయోగంగా ఉండడంతో ప్రయాణికులు బస్టాండ్ సమీపంలో ఉన్న హోటళ్లు, దుకాణాలలో బస్సుల రాకకోసం వేచి చూస్తుండటం పరిపాటిగా మారింది. బస్టాండ్‌కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు అధికారులు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

#### మరమ్మతులు చేయించాలి



బస్టాండుకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలి. బస్టాండు పరిస్థితిని ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఒకసారి పరిశీలించి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించాలి. – మంగలి లక్ష్మణ్, తాడ్వాయి

#### జూదరులకు నిలయంగా..



ఆర్టీసీ బస్టాండు వినియోగంలో లేకపోవడంతో జూదరులకు నిలయంగా మారింది. బస్టాండ్ అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులకు ఉపయోగం లేకుండా పోయింది. – బాపురావు, తాడ్వాయి

#### వినియోగంలోకి తేవాలి



ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి. బస్టాండు నిర్వహణ సరిగా లేక ప్రయాణికులు రోడ్లపైనే బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. – లక్ష్మణ్‌రావు తాడ్వాయి

## క్షమాపణ చెప్పే వరకు ఆందోళన



బాన్సువాడలో మాల్యాద్రి రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న అంబేడ్కర్ సంఘం నేతలు



బోర్లం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు..

**బాన్సువాడ టౌన్:** స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు బాన్సువాడ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు మాల్యాద్రిరెడ్డి క్షమాపణ చెప్పాలని అంబేడ్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం బాన్సువాడలో మల్యాద్రిరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దళిత సంఘాల నేతలు దొన్కంటి వినోద్, మల్లూరి సాయిలు, వెంకటేష్, కంతి సాయిలు, ఇందూరి సాయిలు, మేకల గంగాధర్, జంగం లక్ష్మీకాంత్, వంశీ, బండరాజు ఉన్నారు.

**బోర్లంలో..**

**బాన్సువాడ రూరల్:** స్పీకర్ పోచారం, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్‌లపై బీజేపీ నాయకుడు మల్యాద్రిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పే వరకు ఆందోళన కొనసాగిస్తామని వెల్లడించారు. మండలంలోని బోర్లం, చిన్న రాంపూర్, బోర్లంక్యాంపు, కొల్లూర్, దేశాయిపేట్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, అంబేడ్కర్ సంఘం నాయకులు మల్యాద్రిరెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేశారు.

**నస్రుల్లాబాద్:** బాన్సువాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్‌ను అవమానించే విధంగా మాట్లాడిన మాల్యాద్రిరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం సభ్యులు బీజేపీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మద్నూర్‌లో పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

**మద్నూర్:** మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో శనివారం సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ దరాస్ సురేష్ భూమిపూజ చేశారు. ప్రయాణికులు సౌకర్యార్థం పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విఠల్, నాయకులు రచ్చ కుషాల్, గల్బే శివాజీ, రాములు పాల్గొన్నారు.

**డ్రైనేజీ పనులు..**

**పెద్దకొడప్‌గల్:** మండల కేంద్రంలో శనివారం డ్రైనేజీల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లు రారు.. పాఠశాలలకు తాళం తీయరు

- మారుమూల ప్రాంతాల్లోని బడులకు సరిగా వెళ్లని ఉపాధ్యాయులు
- పట్టించుకోని అధికారులు



సర్దార్‌తండాలో తాళం వేసి ఉన్న పాఠశాల

**పెద్దకొడప్‌గల్:** మారుమూల ప్రాంతాల్లో పని చేస్తున్న టీచర్లు పాఠశాలకు ఎప్పుడు వస్తారో తెలియడం లేదు. టీచర్లు రాకపోతే పాఠశాల తలుపులు కూడా తెరుచుకోవడం లేదు. దీంతో విద్యార్థులు పాఠశాల ఆవరణలోనే ఉపాధ్యాయుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి. మండలంలోని సర్దార్ తండా ప్రాథమి పాఠశాలకు ఉపాధ్యాయులు రెండు రోజులుగా రావడం లేదని అక్కడే ఉన్న విద్యా ర్థులు వెల్లడించారు. పాఠశాల తలుపులు తీయకపోయినా కొందరు విద్యార్థులు పాఠశాల వద్దే కూర్చొని చదువుకుంటుండటం కన్పించింది. అదేవిధంగా సముందర్ తండా ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థులు వచ్చి తిరిగి ఇళ్లకు వెళ్లారు. ఎప్పటికప్పు డు తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు కూడా వారి విధి నిర్వహణ మరచిపోవడంతో పలు తండాల్లోని పాఠశాలల్లో పని చేసే టీచర్లు విధులకు సరిగా హాజరు కావడం లేదు. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమం



క్యాసంపల్లి తండాలో గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న మాజీ మంత్రి షబ్బీర్‌అలీ



పోసానిపేటలో మాట్లాడుతున్న సుభాష్‌రెడ్డి

**కామారెడ్డి రూరల్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ పేర్కొన్నారు. శనివారం కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి, క్యాసంపల్లి తండా, రాఘవపూర్, గర్గుల్, ఇస్రోజివాడి గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా పాదయాత్ర కొనసాగించారు. ప్రాజెక్టుల కోసం రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం భూములు లాక్కున్నా ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదన్నారు. ఏసీడీ చార్జీల పేరిట పేదల నుంచి విద్యుత్ బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో తాగుబోతు పాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పండ్ల రాజు, కారంగుల అశోక్‌రెడ్డి, గుడుగుల శ్రీనివాస్, గణేష్ నాయక్, సీతారాం నాయక్, చంద్రకాంత్ రెడ్డి. లక్ష్మారెడ్డి. భూమని బాల్‌రాజ్, లింబాద్రి, సుదర్శన్‌రావు, నాసి నాయక్ పాల్గొన్నారు.

**పోడు భూములకు పరిష్కారం ఏదీ?**

**రామారెడ్డి:** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని డబుల్ బెడ్రూం ఇళ్లు ఎక్కడ నిర్మించారో చెప్పాలని ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆయన మండలోని పోసానిపేట, గోకుల్‌తండా, గిద్ద గ్రామాల్లో ఇంటింట వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోడు భూముల సమస్య తీవ్రంగా ఉన్నా వాటి సమస్య పరిష్కరించేందుకు ఎలాంటి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, పోసానిపేట సర్పంచ్ మహేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, భాస్కర్, నామాల రవి తదితరులు పాల్గొన్నారు.

### సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



**బీబీపేట:** మండల కేంద్రమైన బీబీపేటలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు సుతారి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివైడర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు భూమాగౌడ్, సత్యం, నర్సింలు, మహేష్, రవి, గిరిబాబు పాల్గొన్నారు.

## పేదల బతుకు మారేదెప్పుడు?



పిచ్చయ్య నివాసం ఉంటున్న గుడిసె



సుద్దాల ఎంకవ్వ నివాసం ఉంటున్న ఇల్లు

**రామారెడ్డి:** పేదల కోసం సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నట్లు పాలకులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో సరిగా అమలు కావడం లేదు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తామని అధికార పార్టీ నేతలు ఆర్భాటంగా చెబుతున్నారే తప్ప చాలా చోట్ల పేదలకు ఇళ్లు మంజూరు చేయడం లేదు. బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాల నుంచి మండలంలోని పోసానిపేటలో స్థిరపడ్డ పిచ్చయ్య స్థానికంగా 8 గజాల స్థలంలో ప్లాస్టిక్ కవర్లతో కప్పిన గుడిసెలో నివాసం ఉంటున్నాడు. అదే గ్రామానికి చెందిన సుద్దాల ఎంకవ్వకు కూడా సొంత ఇల్లు లేకపోవడంతో చిన్న రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకొని అందులోనే జీవనం సాగిస్తోంది.

## లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలి

**సదాశివనగర్:** విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన స్థానిక మోడల్ కాలేజ్‌లో పనిచేస్తున్న బోటనీ లెక్చరర్‌ను విధుల నుంచి తొలగించాలని ఏబీవీపీ నాయకులు శనివారం కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతి పత్రం అందజేశారు. నగర కార్యదర్శి చరణ్, పట్టణ ఉపాధ్యక్షుడు రోహిత్, కృష్ణ, రోహిత్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి అర్బన్:** మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నారాగౌడ్ తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 8వ తరగతిలో చేరేందుకు కేవలం మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన వెల్లడించారు.

## ఎయిడ్స్‌ను నివారించాలి

**భిక్కనూరు:** ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం భిక్కనూరులో ఎయిడ్స్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాజాత బృందం ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు గోపాల్, సాయిలు, అంజలి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వైద్య పరీక్షలు చేయించాలి



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**సదాశివనగర్:** పశు సంతతిని అభివృద్ధి పర్చాలని ఎంపీపీ అనసూయ సూచించారు. శనివారం మండలంలోని అమర్ల బండ గ్రామంలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లత రాజేశ్వర్, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ ప్రవీణ్, మార్కెటింగ్ మేనేజర్ యశ్ పాల్, పాల కేంద్రం అధ్యక్షుడు కిషన్ రావు, మండల రైతు సమన్వయ అధ్యక్షుడు భూంరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ప్రొఫెసర్ కృష్ణ ప్రసాద్, శుష్మ, పశు వైద్యాధికారులు రమేష్, ప్రియాంక, దేవేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

**తుజాల్‌పూర్‌లో..**

**బీబీపేట:** మండంలోని తుజాల్‌పూర్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభించారు. జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, పశువైద్యాధికారిణి హేమశ్రీ, ప్రొఫెసర్ అరుణకుమారి, మూర్తి పాల్గొన్నారు.

**తాడ్వాయి:** కన్‌కల్ గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జాతీయ సేవపథకం కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పశువైద్య విద్యాలయం ఆధ్వర్యంలో జంతు సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవిందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాయిరెడ్డి, పాలకేంద్రం అధ్యక్షుడు కిష్టారెడ్డి, ప్రొఫెసర్లు నాగరాజు, విశాల్, మండల పశువైద్యాధికారి రాంచందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం

**హనుమాన్ ఆలయంలో ఎంపీ పూజలు**



**మద్నూర్:** మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. సర్పంచ్ సురేష్, శక్కర్గా చిన్న సర్పంచ్ గఫార్, ఉప సర్పంచ్ విఠల్, ఆలయ కమిటీ చైర్మెన్ నర్సింలుగౌడ్ పాల్గొన్నారు.

**సూర్య నమస్కారాలు**



**కామారెడ్డి అర్బన్:** రథ సప్తమి సందర్భంగా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సమితి, తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 108 సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి.రాంరెడ్డి, రఘుకుమార్, రాజిరెడ్డి, లక్ష్మి, అనిల్‌రెడ్డి, అంజయ్య, సిద్దాగౌడ్ పాల్గొన్నారు

**శివాలయంలో ప్రత్యేక పూజలు**



**కామారెడ్డి రూరల్:** దేవునిపల్లి శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతియాదవ్, పాత రాజులు, తన్నీరు శేఖర్, చిన్నోళ్ల గోపాల్‌రావు, సాయాగౌడ్, సాపశివరాములు పాల్గొన్నారు.

**శ్రీవారి ఆలయంలో భక్తుల సందడి**

**నస్రుల్లాబాద్(బీర్కూర్):** బీర్కూర్ మండలంలోని శ్రీవారి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. రథ సప్తమి సందర్భంగా స్వామి వారికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నేడు ఎల్లారెడ్డిలో చండీహోమం**

**ఎల్లారెడ్డిరూరల్:** ఎల్లారెడ్డి పట్టణంలోని భగళాముఖి అమ్మవారి పీఠంలో ఆదివారం చండీహోమం నిర్వహించనున్నట్లు జ్యోతిష్య పండితులు క్రాంతి కుమార్ శనివారం తెలిపారు.

## సంక్షిప్తం

**కల్తీ కల్లు విక్రయిస్తే చర్యలు**

**నస్రుల్లాబాద్:** కల్తీ కల్లుతో పాటు నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ యాదిరెడ్డి హెచ్చరించారు. శనివారం పలువురు డాబా నిర్వాహకులను తహసీల్దార్ బావయ్య ఎదుట బైండోవర్ చేశారు.

**పాఠశాలకు టీవీ వితరణ**

**బాన్సువాడ రూరల్:** మండలంలోని బోర్లం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రాంచందర్ ఎల్ఈడీ టీవీని బహూకరించారు. స్థానికులు ఆయన్ను అభినందించారు.

**మత్తమాల పాఠశాలకు మైక్‌సెట్..**

**ఎల్లారెడ్డిరూరల్:** ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ ఆర్డీవో హన్మంత్‌రెడ్డి మైక్‌సెట్ అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు నరేష్ తెలిపారు.

**కార్యవర్గం ఎన్నిక**

**నాగిరెడ్డిపేట:** మండల ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అంజయ్య, కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా సత్యనారాయణ ఎన్నికయ్యారు.

**ఆస్పత్రిని పరిశీలించిన వైద్య బృందం**

**ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రిని నేషనల్ క్వాలిటీ అష్యురెన్స్ కోఆర్డినేటర్ రాజేందర్‌తో కూడిన బృందం పలు రికార్డులను, ఆపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు.

**వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి**

**ఎల్లారెడ్డిరూరల్:** వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు సాయిబాబా, పద్మ సూచించారు. శనివారం మండలంలోని మత్తమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాల బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.

**పనులు ప్రారంభం**

**రాజంపేట:** మండలంలోని ఆర్గొండ గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ తమ్మన్నగారి లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాగర్, ఉప సర్పంచ్ కంకణాల సత్యం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**ఆలయాల అభివృద్ధికి విరాళం**

**భిక్కనూరు:** బీజేపీ నియోజకవర్గం ఇన్‌చార్జి కాటిపల్లి రమణారెడ్డి మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 25 వేలు, గంగ భవాని ఆలయ అభివృద్ధికి రూ. 25 వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చిన్నోళ్ల శంకర్, సంజీవ్, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

**స్నేహితుల సహాయం**

**బీబీపేట:** మండల కేంద్రానికి చెందిన జంగిటి భాస్కర్, నాగరాజు అనారోగ్యంతో మృతి చెందడంతో వారితో కలిసి చదువుకున్న పదో తరగతి విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మనోజ్, పర్శరాంగౌడ్, శ్రీనివాస్, రాజు, స్వామి, సందీప్, సంతోష్, రాజేందర్ అంజయ్య, గోపాల్, రవిగౌడ్, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

**కామారెడ్డి అర్బన్:** కామారెడ్డి పట్టణానికి చెందిన రాజు అనే యువకుడికి కాలు తొలగించడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల పూటగడవటం కష్టంగా మారడంతో అతని స్నేహితులు నిత్యావసర వస్తువులు, కొంత నగదు అందజేశారు. కార్యక్రమంలో సంతోష్, సురేష్, ప్రసాద్, స్వామి, ప్రవీణ్, మహేష్, దత్తు, పవణ్, రామమూర్తి, సంజీవ్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.